

తెలుగు దిన పత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

నిజం..నిర్భయంగా

## గ్రేటర్ -హైదరాబాద్

శుక్రవారం 09, జనవరి 2026


# పేదోళ్ల సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు "కెసిఆర్"

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్




2 లో



# చైనీస్ మాంజాపై హైదరాబాద్ పోలీసుల కొరడా

- రూ. 1.24 కోట్ల విలువైన నిషేధిత మాంజా స్వాధీనం
- చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా
- అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదు?. .
- హైదరాబాద్ సీసి సజ్జనార్...

3 లో




నర్సరీగా సమయంలో



నర్సరీగా ఉన్న సమయంలో..

4 లో

# పార్కు భూమిలో "స్పీడ్" కబ్జా

- సీలింగ్ భూమిగా ప్రభుత్వానికి వచ్చిన 3 ఎకరాల పార్క్ స్థలం
- రాత్రికి రాత్రే పెన్సింగ్, షాపుల నిర్మాణానికి ప్రయత్నాలు
- కోట్ల రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేసిన పార్క్ భూమికి కబ్జా ముప్పు
- అధికారుల తప్పుడు ఉత్తర్వులు? రాజకీయ అండతో కబ్జా అంటూ ఆరోపణలు
- సర్వే చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలనీ డిమాండ్
- స్థానిక ఎమ్మార్వో, జిల్లా జాయింట్ కలెక్టర్‌లకు ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి, బాచుపల్లి ఎమ్మార్వో లకు ఫిర్యాదు చేస్తున్న ఆకులు సతీష్ బృందం

మాస్టర్ ప్లాన్ అనుసరించి ప్రస్తుతం వివాదాస్పదంగా ఉన్న అక్రమ నిర్మాణం(రెడ్ మార్క్),
ప్రపోజ్డ్ 30 మీటర్స్ రోడ్డు నిర్మాణం కోసం విడిచిపెట్టిన స్థలం (ఎల్లో మార్క్ లో),
ప్రస్తుతం ఉన్న రోడ్డు (మెరూన్ కలర్ మార్క్‌లో)




- మాస్టర్ ప్లాన్ రోడ్డులో అక్రమ నిర్మాణానికి రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు
- ఇంటి నెంబర్లను కేటాయించిన విధంగానే..రెగ్యులరైజేషన్ చేసేస్తారా..? అనే ప్రశ్నలు
- కైసర్ నగర్ ప్రాపోజ్డ్ 30 మీటర్స్ రోడ్డులో అక్రమ నిర్మాణం పై ఇప్పటికే ఫిర్యాదులు వెలువ
- గాజులరామారం టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై విమర్శలు
- దరఖాస్తును ఆమోదించం.. త్వరలో కూల్చేత: డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి

# అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసేందుకు పావులు

**అక్షరగళం, గాజులరామారం:** సరిగ్గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో అప్పట్లో మంత్రిగా పనిచేసిన మల్లారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, పోలీసు శాఖలో ఉన్నతాధికారులు కలిసి మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. వారం రోజులు తిరగకముందే హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ లో రోడ్డుగా ఉన్న స్థలంలో ట్రాఫిక్ డిసిపి కార్యాలయాన్ని నిర్మించారు అంటూ లక్షల రూపాయలను

మిగతా.. 4లో



అక్రమ నిర్మాణ మడిగలలో ఏర్పాటు చేసిన వైన్‌షాప్



క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డింపుల్ హయతి

# కూకట్‌పల్లిలో 'విక్యూర రీస్కల్ప్ట్' ప్రారంభం

**అక్షరగళం, కూకట్పల్లి:**

హైదరాబాద్ కుకట్‌పల్లిలో సైన్స్ ఆధారిత నాన్-సర్జికల్ బాడీ స్కల్ప్టింగ్ క్లినిక్ విక్యూర రీస్కల్ప్ట్ ను ప్రముఖ సినీనటి డింపుల్ హయతి గురువారం ఘనంగా ప్రారంభించారు. మెడికల్ టెక్నాలజీ, డేటా ఆధారిత డయాగ్నస్టిక్స్ మరియు వ్యక్తిగత చికిత్స ప్రణాళికలతో ఈ క్లినిక్ ప్రత్యేకతగా నిలుస్తోందనీ నిర్వాహకులు పేర్కొన్నారు. త్వరలో బెంగళూరులోనూ విస్తరించనున్నట్లు సంస్థ ప్రకటించింది. డా. రామ్ గౌతమ్ నేతృత్వంలో విక్యూర రీస్కల్ప్ట్, సురక్షితమైన మరియు శాస్త్రీయ ఆధారాలపై నిలిచిన ఎస్తేటిక్ కేర్‌కు కొత్త ప్రమాణంగా మారనుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, హెల్త్‌కేర్ ఎక్స్‌పర్ట్స్ పాల్గొన్నారు.



# ఎస్టీపీల సివిల్ పనులల్లో వేగం పెంచాలి

## కొత్త ఎస్టీపీల పనులు సమీక్షించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

**అక్షర గళం , హైదరబాద్:**

ఇప్పటికే అనుమతులు లభించిన స్థలాలలో సాయిల్ టెస్టులు పూర్తి చేసి వెంటనే ఎస్టీపీ నిర్మాణ పనులు ప్రారంభించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నూతనంగా అమృత్- 2.0 పథకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల నిర్మాణంపై గురువారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన



కార్యాలయంలో జలమండలి ఎస్టీపీ విభాగ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీల) నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని, ఇందుకు తగ్గట్లుగా ప్రణాళికబద్ధంగా పనులు జరగాలని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొషన్ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ.3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. రెండు ప్యాకేజీ - 2 కింద నిర్మించనున్న 39 ఎస్టీపీల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. భూమికి సంబంధించిన సమస్యలు ఉన్న ప్రాంతాల్లో త్వరగా సమస్యలు పరిష్కరించుకొని, అనుమతులు తెచ్చుకునేలా అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని సూచించారు. ప్రతీ ఎస్టీపీకి సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఆ పక్షం రోజులు చేయాల్సిన పనులపై చెక్లిస్టు రూపొందించుకొని, కచ్చితంగా పక్షం రోజుల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ చెక్లిస్టు వివరాలు జలమండలి అధికారుల వద్ద, సైట్ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధుల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. భూవివాదాలు లేకుండా భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణానికి ప్లాన్లను వెంటనే ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత స్థానిక కలెక్టర్ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయమని ఎస్టేట్ ఆఫీసర్ కు సూచించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత ఎస్టీపీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతంలో భూమిని గుర్తించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థలాభావం వద్ద తక్కువ స్థలంలో ఎక్కువ సామర్థ్యం నిర్మించే అవకాశాలను అవకాశాలను అధ్యనం చేసి దానికి సంబంధించిన టెక్నాలజీని అన్వేషించాలని అధికారులను ఎండీ కోరారు. పనులు మొదలు పెట్టిన మొదలు తుదివరకు ఎస్టీపీ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించిన టైం లైన్లను నమోదు చేసి సమర్పించమని అధికారులను ఆదేశించారు. అలాగే వీలైనంత త్వరగా సాయిల్ టెస్టులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

**ఎస్టీపీల నిర్మాణ ప్రాంతం.. సామర్థ్యాలు:**

మొత్తం 39 ఎస్టీపీలు అమీన్పూర్, తెల్లాపూర్, ఇక్రిసాట్, ఉప్పేబావి, బాచుగూడ, తిమక్క చెరువు, గాంధీ గూడెం, పీర్జాది గూడ, నాగారం, నర్సింగి (ఓఆర్ఆర్), సాంగం (బాపూఘాట్), హైదర్షాహ్కోట, ఫతే నగర్, చిత్రాపురి కాలనీ, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, మీర్పేట్, మసాబ్ చెరువు, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు వంటి ప్రాంతాలలో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.



ట్రోఫీని ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు

## ఎస్ఎస్ఐఎంలో 'సమన్వయ్-2026' ఫెస్ట్

**అక్షరగళం, కొంపల్లి:** శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్లో 27వ సమన్వయ్-2026 రెండు రోజుల మేనేజ్మెంట్ ఫెస్ట్ గురువారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు శుభలేఖ సుధాకర్, గౌరవ అతిథిగా శ్రీధర్ నందిరాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఫెస్ట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్తాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ ఫెస్ట్లో ఐదు రాష్ట్రాల నుంచి సుమారు వంద కళాశాలలకు చెందిన 3000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వం, నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. వివిధ ఫార్మల్, ఇన్ఫార్మల్ ఈవెంట్స్తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు.



ఫెస్ట్లో సాంస్కృతిక ప్రదర్శన





నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

# పేదోళ్ల సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు "కెసిఆర్"

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**అక్షరగళం,కుత్బుల్లాపూర్:**

సొంతింగి కలను నెరవేర్చిన మహత్ముడు కేసీఆర్ అని అన్నారు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద.గురువారం జిహెచ్ఎంసి పరిదధినిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇలా సముదాయాలలో నిర్వహించిన "బాచుపల్లి 2 బిహెచ్ కే ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబ సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు, పెద్దలు కేసీఆర్ గారు అని అన్నారు. ప్రైవేట్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని సదుపాయాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేసి దేశంలోనే మరెక్కడా లేనివిధంగా విశాలవంతమైన డబుల్ బెడ్ రూమ్ సముదాయాలను



ఇచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలోని వారంతా ఐకమత్యంగా ఉండి ఆదర్శవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంగా బాచుపల్లిని అభివృద్ధి పరచాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయడంతో పాటు అక్కడే నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధాన చేశారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత,రాఘవేంద్రరావు, రవి కిరణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ నాయకులు సాంబశివరెడ్డి, బైండ్ల నగేష్,ప్రదీప్, మల్లేష్, బిక్షపతి, ముత్యాలు, జస్వంత్, యాదగిరి, బొబ్బ శ్రీనివాస్, జలగం చంద్రయ్య,విద్య సాగర్, ఎండీ.సలీం, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకురాలు నర్మదా, స్వర్ణకుమారి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


అక్షరగళం

# భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ మహాయాగము, హోమాలు

**అక్షర గళం, కూకట్ పల్లి:** భరద్వాజ పీఠము వారి ధనుర్వాసాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ మహాయాగము, హోమాలు ప్రత్యేక పూజా మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగింది. మూసాపేట్ డివిజన్ బిజెపి నాయకులు అంజి రెడ్డి పర్యవేక్షణలో ఈ పవిత్ర పూజా కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దివ్య అనుగ్రహానికి పాత్రులయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు రాజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ భరద్వాజ పీఠము వారి ఆధ్వర్యంలో ధనుర్వాసాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న మహాయాగాలు, హోమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ధర్మ పరిరక్షణకు, లోక కల్యాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి అనుగ్రహంతో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా యువతకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పై అవగాహన పెరిగి, మన ఆచారాల గొప్పతనం తరతరాలకు చేరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంక్రాంతి ముగ్గుల పోటీలు...

- ముగ్గు పెట్టు.. పట్టు చీర పట్టు..
- మగువల ముచ్చటైన ముగ్గులకు వేదికగా నిలువనున్న శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ మైదానం...
- సాంస్కృతిక వేడుకలో పాల్గొనాలని పిలుపునిచ్చిన ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి...



**అక్షరగళం,కుత్బుల్లాపూర్:** సంక్రాతి అంటేనే సంతోషం... సంక్రాతి సందర్భంగా ముగ్గులు వెయ్యడం మగువలకు ఆనందం... అలాంటిటిది ముగ్గుల పోటీలో పాల్గొని బహుమతి అందుకోవడం అంటే... ప్రతీ మహిళకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలుస్తుందని ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు.

ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు. జనవరి 10 న ఉదయం గాజులరామారం చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో పోటీ జరుగుతుంది.

ముగ్గుల పోటీలో ఉత్తమమైన ముగ్గులకు మెదటి, రెండు, మూడవ బహుమతులు ఉన్నాయని... పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడును అని సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొనేవారు తప్పనిసరిగా సంప్రదాయ వస్త్రాలంకరణలో రావాలని, ముగ్గులు వేసేందుకు అవసరమైన సామాగ్రిని ఎవరికి వారే వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

# పేదింటి మహిళకు పూల వ్యాపారానికి చేయూతనిచ్చిన శిరీషా సత్తూర్..

**అక్షరగళం,కూకట్పల్లి:** పేదింటి మహిళకు తన కాళ్లపై తాను నిలబడడానికి ఆర్థిక సాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు శిరీష సత్తూర్. అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలైన శ్రీమతి శిరీష సత్తూర్ సంక్రాంతి పండుగ సందర్భంగా 124 డివిజన్ ఆల్విన్ కాలనీ లో నివసించే శివలీల అనే పేదింటి ఆడ బిడ్డకు పూల వ్యాపారం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాలని 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ చిరు వ్యాపారమైనా చేసుకుంటూ తమ స్వశక్తి తో ముందుకెళ్లాలని కోరారు. మహిళల కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.



**మహిళలకు చెక్‌ను అందచేస్తున్న శిరీష సత్తూర్**



# చైనీస్ మాంజాపై హైదరాబాద్ పోలీసుల కొరడా

- రూ. 1.24 కోట్ల విలువైన నిషేధిత మాంజా స్వాధీనం
- చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా
- అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదు?. .
- హైదరాబాద్ సీసి సజ్జనార్...

**అక్షరగళం,హైదరాబాద్:**

సంక్రాంతి పండుగ వేళ పర్యావరణానికి, పక్షులకు హాని కలిగించే నిషేధిత చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయాలను అరికట్టేందుకు హైదరాబాద్ నగర పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు. నగర కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పెద్ద ఎత్తున నిషేధిత మాంజాను స్వాధీనం చేసుకున్నారు. గురువారం కార్యాలయంలో చైనా మాంజాపై ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జన్నార్, ఐపీఎస్ మాట్లాడుతూ.. "సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ, ఆనందాల హేళ. అయితే, మన సంతోషం మరొకరి ప్రాణానికి ముప్పుగా పరిణమించకూడదు. పర్యావరణానికి, మనుషుల ప్రాణాలకు హాని కలిగించే 'చైనీస్ మాంజా'పై ప్రభుత్వం సంపూర్ణ నిషేధం విధించింది. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ కొందరు గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్నారు. నగరంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదు. నిబంధనలు అతిక్రమిస్తే తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తాం," అని హెచ్చరించారు. దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేయడంతో వ్యాపారులు ఆన్‌లైన్ బాట పట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికగా సాగే క్రయవిక్రయాలపై 24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఆన్‌లైన్‌లో మాంజా కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, గాజు పెంకులు, మెటాలిక్ కోటింగ్ ఉండే ఈ మాంజా వల్ల పిల్లలకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి సంప్రదాయ నూలు దారాలనే ప్రోత్సహించాలని కోరారు. ఎవరైనా మాంజా విక్రయిస్తే 'డయల్ 100' లేదా వాట్సాప్ నెంబర్ 94906 16555 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**కోటి నలభై లక్షల మాంజా స్వాధీనం... 43 మందిపై కేసులు నమోదు...**

నగరవ్యాప్తంగా అన్ని జోన్లలో నిర్వహించిన దాడులలో ఇప్పటివరకు మొత్తం 103 కేసులు నమోదు కాగా, 143 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. వీరి నుంచి రూ. 1,24,52,000 (ఒక కోటి ఇరవై నాలుగు లక్షల యాభై రెండు వేలు) విలువైన 6,226 మాంజా బాబిన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సౌత్ వెస్ట్ జోన్‌లో అత్యధికంగా 34 కేసులు నమోదు కాగా, 46 మందిని అరెస్టు చేసి, రూ. 65,30,000 విలువైన 3,265 బాబిన్లను సీజ్ చేశారు. ఆ తర్వాతి స్థానంలో సౌత్ జోన్ లో 27 కేసులు నమోదు కాగా, 35 మందిని అరెస్టు చేసి రూ. 37,22,000 విలువైన 1,861 బాబిన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్ జోన్ లో 18 కేసులు (29 అరెస్టులు, రూ. 6.02 లక్షల విలువైన 301 బాబిన్లు), సౌత్ ఈస్ట్ జోన్ లో 09 కేసులు (10 అరెస్టులు, రూ. 4.42 లక్షల విలువైన 221 బాబిన్లు) నమోదయ్యాయి. ఇక సెంట్రల్ జోన్ లో 06 కేసులు, నార్త్ జోన్‌లో 05 కేసులు, వెస్ట్ జోన్ లో 04 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా, ఈ దాడులలో హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ కీలక పాత్ర పోషించింది. మొత్తం నమోదైన కేసుల్లో 67 కేసులు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలోనే నమోదు కాగా, 87 మందిని అదుపులోకి తీసుకొని రూ. 68.78 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి (క్రైమ్స్ ు సిట్) శ్రీ ఎం. శ్రీనివాసులు, ఐపిఎస్, డిసిపిలు శ్రీ కారె కిరణ్ ప్రభాకర్, ఐపిఎస్, శ్రీ జి. చంద్రమోహన్, ఐపిఎస్, శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐపిఎస్, అడిషనల్ డిసిపి (టాస్క్ ఫోర్స్) శ్రీ అందె శ్రీనివాస్ రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు అధికారులను, వారి బృంద సభ్యులను మరియు సిబ్బందిని అభినందించి, నగదు బహుమతులను అందజేశారు.

# రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘం అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**అక్షరగళం, కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని 281 డివిజన్ రంగారెడ్డి నగర్ లోని రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘం అధ్యక్షుడు ఇటీవల ఆకస్మిక మరణం చెందాడు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ గురువారం వారి కుటుంబ సభ్యులను (కృష్ణ, నరసింహ) పరామర్శించారు. అంతకు ముందు సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలను వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రంగారెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్ మోకాలి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో



మోటే శ్రీనివాస్ యాదవ్, శెట్టిబలిజ సంఘం నాయకులు భాస్కర రావు, దుర్గాప్రసాద్, నరసింహమూర్తి, చలపతి రావు, రాంబాబు, రామకృష్ణ, మరియు రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాలరాజ్, రమేష్ మంజూల్కర్, బండారు నారాయణ, షాకీర్, తోకల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాకేష్, రామగిరి, బస్తీ నాయకులు, శెట్టిపల్లి సంఘ సభ్యులు పాల్గొన్నారు

అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

# పార్కు భూమిలో "స్పీడ్" కబ్జా

- సీలింగ్ భూమిగా ప్రభుత్వానికి వచ్చిన 3 ఎకరాల పార్క్ స్థలం
- రాత్రికి రాత్రే పెన్సింగ్, షాపుల నిర్మాణానికి ప్రయత్నాలు
- కోట్ల రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేసిన పార్క్ భూమికి కబ్జా ముప్పు
- అధికారుల తప్పుడు ఉత్తర్వులు? రాజకీయ అండతో కబ్జా అంటూ ఆరోపణలు
- సర్వే చేసి ప్రజా వినియోగంలోకి తీసుకు రావాలనీ డిమాండ్
- స్థానిక ఎమ్మార్వో, జిల్లా జాయింట్ కలెక్టర్‌లకు ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్

**అక్షరగళం, నిజాంపేట్:** కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి అధికారుల తప్పుడు ఉత్తర్వులతో ప్రైవేటు ఆస్తిగా పేర్కొంటూ కబళించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నారు బిజెపి నేత ఆకుల సతీష్. ఈ మేరకు గురువారం అయినా బాచుపల్లి మండల ఎమ్మార్వో కు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు.

## కోట్ల రూపాయలతో పార్కు అభివృద్ధి

జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లిలో, సర్వే నెంబర్లు 142, 143, 144లో దాదాపు 3 ఎకరాల విఎన్ఆర్ పార్క్ స్థలం గా ఉన్న ఈ భూమి లో గతంలో ప్రగతి నగర్ గ్రామపంచాయతీ కాలం నుంచే ఈ స్థలాన్ని అభివృద్ధి చేస్తూ, నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత సుమారు ?5 కోట్ల ప్రజాధనం వెచ్చించి పూర్తిస్థాయి పార్క్‌గా తీర్చిదిద్దారనీ ఆకుల సతీష్ పేర్కొన్నారు.



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి, బాచుపల్లి ఎమ్మార్వో లకు ఫిర్యాదు చేస్తున్న ఆకులు సతీష్ బృందం

1973 ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం, బాచుపల్లిలోని వీఎన్ఆర్ కాలేజ్ పక్కన ఉన్న భూమిలో



ప్రభుత్వానికి సుమారు 16 వేల చదరపు గజాల స్థలాన్ని సీలింగ్ భూమి గా గుర్తించారని, అదే భూమి ప్రజా అవసరాల కోసం పార్క్‌గా రూపాంతరం చెందిందనీ అన్నారు.

## రాత్రికి రాత్రే కబ్జా ఆరోపణలు

2023 సెప్టెంబర్ 15న, ఈ స్థలం సీలింగ్ భూమి కాదు ? పట్టా భూమి అంటూ, స్పీడ్ విద్యుత్ సంస్థ రాత్రికిరాత్రే మొత్తం పార్క్‌ను పెన్సింగ్ వేసి కబ్జా చేసిందని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు, ఈ స్థలంలో షాపుల నిర్మాణం, అనుమతుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తప్పుడు ఉత్తర్వులు? రాజకీయ అండ?

ఆకుల సతీష్ ఆరోపణల ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఆర్టీవో ఇచ్చిన తప్పుడు ఉత్తర్వులు, సర్వే రిపోర్ట్ ఆధారంగా పార్క్ స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఇందులో అప్పటి మేయర్ భర్తతో పాటు స్థానిక ప్రజా



స్పీడ్ విద్యుత్ సంస్థ ఫెన్సింగ్ వేయడంతో నిరసన చేస్తున్న ఆకులసతీష్ బృందం

ప్రతినిధుల సహకారం ఉందని ఆయన ఆరోపించారు.

## అధికారులకు ఫిర్యాదులు ? అయినా చర్యలేదా?

ఈ అంశంపై ఇప్పటికే కలెక్టర్‌కు, హైడ్రాకు కూడా పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు సతీష్ తెలిపారు. అయినప్పటికీ, ప్రస్తుతం పార్క్‌లో చెట్లు నరికి వేయడం, షాపుల ఏర్పాటుకు సహకారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఏడి సర్వే నిర్వహించాలనీ,

రికార్డులు పునఃపరిశీలించి సీలింగ్ భూమిగా గుర్తించడంతోపాటుగా, అక్రమ నిర్మాణాలను తొలగించి వీఎన్ఆర్ పార్క్‌ను పునరుద్ధరించాలనీ, ప్రజల కోసం పార్క్‌ను తిరిగి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలనీ ఈ సందర్భంగా ఆయన అధికారులను డిమాండ్ చేశారు. అరుణ్, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసేందుకు పావులు

మొదటి పేజీ తరువాయి..

ఖర్చు చేసి నిర్మించిన పోలీసు శాఖకు చెందిన కార్యాలయాన్ని జిహెచ్ఎంసి అధికారులు నేలమట్టం చేశారు. కానీ అక్రమ నిర్మాణదారులు ప్రస్తుతం హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో రోడ్డుగా ఉన్న ప్రాంతంలో ఏమాత్రం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్న వాటి విషయంలో మాత్రం




ఆర్ కె ఆక్సిజన్ హోమ్స్ అపార్ట్మెంట్ నిర్మాణ సమయంలో 30 మీటర్స్ రోడ్డుగా పేర్కొన్నారు

ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు జిహెచ్ఎంసి అధికారులు. గాజులరామారం సర్కిల్ కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ రోడ్డు సర్వే నెంబర్ 350 లో ఓ వ్యక్తి పదుల సంఖ్యలో అక్రమ కమర్షియల్ షెటర్స్ రోడ్డు స్థలంలో నిర్మించడమే కాకుండా అక్కడ వైన్ షాప్ ఏర్పాటుకు సహకరించిన అంశంపై అనేక ఫిర్యాదుల అందిన కనీసం చర్యలు తీసుకోలేదు గాజులరామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు.

## ఒక్కోచోట ఒక్కో విధంగా..


ప్రజాధనంతో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ డిసిపి కార్యాలయం అక్రమం అంటూ కూల్చివేసి కఠిన వైఖరిని అవలంబించిన జిహెచ్ఎంసి అధికారులు, అక్రమ నిర్మాణాలు పట్ల మాత్రం చాలా సానుభూతితో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. గాజులరామారం కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ సమీపంలో ఉన్న ఆర్కే ఆక్సిజన్ హోమ్స్ కు పక్కనే అనుమతులు లేకుండా నిర్మించిన వాణిజ్య మడిగెల విషయంలో అనేక ఫిర్యాదులు అందాయి గాజులరామారం టౌన్ ప్లానింగ్ అధికారులకు. అయితే యధావిధిగాని పట్టణ ప్రణాళిక అధికారులు అన్ని అక్రమ భవన నిర్మాణాలకు సహకరించిన విధంగానే వీటికి కూడా సహకరించారు. ఇచ్చిన ఫిర్యాదులను ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారు. జిహెచ్ఎంసి చట్టాన్ని ఒక్కోచోట ఒక్కో విధంగా అమలు చేస్తూ అక్రమ నిర్మాణదారులకు లబ్ధి చేకూరిచే విధంగా గాజులరామారం టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## మాస్టర్ ప్లాన్‌లో రోడ్డుగా..

హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ లో ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన అక్రమ మడిగల నిర్మాణం 30 మీటర్స్ ప్రపోజల్ రోడ్ లో జరిగినట్లుగా స్పష్టంగా తెలుస్తుంది. అక్రమ నిర్మాణానికి పక్కనే నిర్మించిన ఆర్కే ఆక్సిజన్ హోమ్స్ నిర్మాణం అప్పటికే ఉన్న 12 మీటర్ల రోడ్డుకు అదనంగా కావలసిన 18 మీటర్ల రోడ్డు (మొత్తం 30 మీటర్ల రోడ్డు) నిర్మాణానికి వీలుగా అవసరమైన స్థలాన్ని వదిలి నిర్మాణం పూర్తి చేసింది. వారి సైట్ మాస్టర్ ప్లాన్ లో కూడా దీనిని స్పష్టంగా పేర్కొన్నారు. అయినప్పటికీ దాని పక్కనే రోడ్డు స్థలంలో నిర్మాణాలు వెలిశాయి అని స్పష్టంగా తెలుస్తుంది.

## ధర్నాలు చేసిన..

సదరు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ రెండవ వారంలో బిజెపి నేతలు ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్ తదితరులు గాజులరామారం సర్కిల్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అక్రమ నిర్మాణం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోరా? అని ప్రశ్నిస్తూ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయినప్పటికీ సదరు




మాస్టర్ ప్లాన్‌లో 30 మీటర్స్ రోడ్డుగా ఉన్నది.

నిర్మాణం పూర్తి కావడమే కాకుండా అందులో ప్రస్తుతం వైన్స్ దుకాణం నిర్మాణం కూడా జరుగుతుంది.

## ఓ పక్క నోటీసులు? మరోపక్క ఇంటి నెంబర్ల కేటాయింపు

ఇక్కడ విచిత్రం ఏమిటంటే మాస్టర్ ప్లాన్ రోడ్డులో అక్రమ నిర్మాణ వ్యవహారం అధికారులకు తెలుసు. ఈ వ్యవహారంపై అనేక ఫిర్యాదులు ఇవ్వడం జరిగిందనే విషయంతో పాటుగా వివాదాస్పదంగా మారుతుంది అన్న విషయం కూడా గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తో పాటుగా టౌన్ ప్లానింగ్ అధికారులకు అదే విధంగా ప్రాపర్టీ టాక్స్ అధికారులుకు కూడా విషయం తెలుసు. అయినప్పటికీ ఓపక్క టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్స్ జారీ చేయటం మరోపక్క ప్రాపర్టీ టాక్స్ డిపార్ట్మెంట్ వారు సదరు అక్రమ నిర్మాణానికి ఇంటి నెంబర్లను కేటాయించటం చకచక జరిగిపోయాయి. ఈ వ్యవహారంపై గాజులరామారం సర్కిల్ అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వెలువెత్తాయి.

## రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు

టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై విమర్శలు, షోకాస్ నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్స్ అదేవిధంగా అక్రమ నిర్మాణం పై ఫిర్యాదుల పరంపర కొనసాగుతుండగా హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ లో రోడ్డుగా ఉన్న ప్రాంతంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని రెగ్యులరైజ్ చేయాల్సిందిగా కోరుతూ నిర్మాణ దారులు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయంపై గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఫిర్యాదులు వస్తున్న అక్రమ నిర్మాణం కు ఇప్పటికే స్పీకింగ్ ఆర్డర్స్ జారీ చేయడం జరిగిందని, సదరు నిర్మాణం కూల్చివేయడానికి పోలీసు ప్రొటెక్షన్ కూడా కోరుతూ లెటర్ రాయడం జరిగిందని తెలిపారు. రెగ్యులరైజ్ కోసం చేసుకున్న దరఖాస్తు ఆమోదించడం జరగదని త్వరలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం మాత్రం జరుగుతుందని స్పష్టం చేశారు.




హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్డులో అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన మడిగలు